క్లుప్తంగా

నేడు వికసిత్ భారత్ ప్రచార వాహనం రాక

సామర్లకోట: 2047 నాటికి వికసిత్ భారత్ కావాలన్న లక్ష్యం మేరకు కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ప్రజలకు వివరించడానికి, ప్రజల్లో అవగాహన పెంచడానికి వికసిత భారత ప్రచార వాహనం రెండు రోజుల పాటు మున్సిపాలిటీలో ఉంటుందని మున్సిపల్ కమిషనర్ జె.రామారావు తెలిపారు. శనివారం ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రచారం నిర్వహిస్తున్న వాహనం ఆదివారం మున్సిపాలిటీ కార్యాలయ ఆవరణలోను, 22వ తేదీన గణపతినగరం వాటర్ ట్యాంకుల వద్ద వాహనం ద్వారా ప్రచారం చేయనున్నట్టు తెలిపారు. పట్టణ ప్రజలు ఈ కార్యక్రమాలకు హాజరు కావాలని ఆయన పిలుపు నిచ్చారు.

కౌన్సిల్ సమావేశం 24కి వాయిదా

సామర్లకోట: ఈనెల 22న జరగవలసిన సాధారణ కౌన్సిల్ సమావేశం 24కి వాయిదా వేస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ జె రామారావు ఒక ప్రకటనలో తెలిపారు. 22న అయోధ్యలో రామ మందిరం ప్రారంభోత్సవం సందర్భంగా అనేక మంది పట్టణంలో ర్యాలీలు నిర్వహించే అవకాశం ఉన్నందున కౌన్సిల్ సమావేశాన్ని వాయిదా వేయాలని అధికార పార్టీకి చెందిన పలువురు కౌన్సిలర్లు, మున్సిపల్ కమిషనర్, చైర్‌పర్సన్ గంగిరెడ్డి అరుణల దృష్టికి తీసుకువెళ్లారు. దాంతో కౌన్సిల్ సమావేశం వాయిదా వేయాలని నిర్ణయించారు. 24వ తేదీన సాధారణ సమావేశంతో పాటు అదే రోజున ప్రత్యేక సమావేశం (బడ్జెట్ సమావేశం) నిర్వహిస్తున్నట్లు కమిషనర్ తెలిపారు. ఈ మార్పును కౌన్సిలర్లు, అధికారులు గమనించాలన్నారు.

సారా తరలిస్తున్న మహిళ అరెస్ట్

కొత్తపల్లి: సారా తరలిస్తున్న మహిళను అరెస్ట్ చేసినట్లు స్థానిక పోలీసులు శనివారం తెలిపారు. వివరాల్లోకి వెళితే...మండలంలోని కొత్తమూలపేటకు చెందిన కోణాల చక్రమ్మ సారా తరలిస్తుందని సమాచారం రావడంతో ఎస్సై స్వామినాయుడు తన సిబ్బందితో దాడి చేశారు. చక్రమ్మను అరెస్ట్ చేసి ఆమె నుంచి 30 లీటర్ల సారా స్వాధీనం చేసుకున్నారు. ఆమెపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

నేడు ఉచిత వైద్య శిబిరం

సామర్లకోట: స్థానిక సత్యనారాయణపురంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకుడు వినకోట సురేష్ తెలిపారు. సత్యనారాయణపురంలోని తన స్వగృహంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసి బీసీ, సుగర్ పరీక్షలు ఉచితంగా చేసి అవసరమైన మందులు అందజేస్తామన్నారు. ఆసక్తి కలిగిన వారు ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

తాటాకిల్లు దగ్ధం

రూ. 4 లక్షల ఆస్తినష్టం



అల్లిపూడిలో కాలి బూడిదైన తాటాకిల్లు

కోటనందూరు: మండలంలోని అల్లిపూడి ఎస్సీ కాలనీ-2లో శుక్రవారం అర్ధరాత్రి తాటాకిల్లు దగ్ధమైంది. వివరాల్లోకి వెళితే... అల్లిపూడి ఎస్సీ కాలనీకి చెందిన చిట్టిమూరి పెద్దిరాజు తన తాటాకింట్లో రోజూ మాదిగానే నిద్రిస్తున్నాడు. అర్ధరాత్రి 12.30 గంటల సమయంలో ఇంటి నుంచి భారీగా మంటలు చెలరేగాయి. ఉక్కిరిబిక్కిరైన పెద్దిరాజు ఇంటి నుంచి బయటకు పరుగులు తీశాడు. గుర్తు తెలియని వ్యక్తులు తలుపు గొళ్లెం పెట్టి ఇంటికి నిప్పు అంటించారని బాధితుడు ఆరోపించాడు. ఈ ప్రమాదంలో రూ. 1.5 లక్షల నగదుతో పాటు టీవీ, రిఫ్రిజిరేటర్, బీరువా తదితర వస్తువులు కాలి బూడిదయ్యాయి. రూ.4 లక్షల వరకూ ఆస్తినష్టం జరిగినట్టు బాధితుడు తెలిపారు. వీఆర్వో వెంకటరమణ సంఘటన స్థలాన్ని పరిశీలించి వివరాలు నమోదు చేశారు. వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ చింతకాయల చినబాబు బాదితుడిని పరామర్శించారు.

ప్రత్తిపాడు సెబ్ సీఐ అశోక్ బదిలీ

ప్రత్తిపాడు: ఎన్నికల బదిలీల్లో భాగంగా ప్రత్తిపాడు స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో (సెబ్) సీఐ పి.అశోక్ బదిలీ అయ్యారు. ఏడాది క్రితం ప్రత్తిపాడు సెబ్ సీఐగా బాధ్యతలు చేపట్టిన ఆయన కృష్ణా జిల్లా తిరువూరు సెబ్ స్టేషన్‌కు బదిలీ అయ్యారు. కాగా శనివారం సాయంత్రం స్థానిక సెబ్ స్టేషన్‌లో సీఐ అశోక్‌ను సిబ్బంది పూలమాల, శాలువాలతో ఘనంగా సత్కరించా రు. స్టేషన్ పరిధిలో సీఐ అశోక్ అందించిన సేవలను కొనియాడారు. సీఐతో పాటు రాజమహేంద్రవరం సెబ్ స్టేషన్‌కు బదిలీ అయిన బి.శ్రీనివాసరావును కూడా సిబ్బంది సన్మానించారు.

వెంకన్న ఆలయానికి భక్తుల తాకిడి

గండేపల్లి: మండలంలోని తాళ్లూరులో వేంచేసిన శ్రీదేవి, భూదేవి సమేత వేంకటేశ్వర స్వామి ఆలయానికి శనివారం భక్తులు పోటెత్తారు. పండితులు స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఉదయం నుంచి వందలాది మంది భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

ఆత్మస్థైర్యం పదింతలయ్యేలా..

- పదో తరగతి విద్యార్థులపై ప్రత్యేక దృష్టి
- మొదటి మెట్టును సులభంగా దాటేలా శిక్షణ
- పరీక్షలకు ఇంకా మిగిలింది రెండు నెలలే
- విద్యార్థులను సానపడుతున్న ఉపాధ్యాయులు



కాండ్రకోట హైస్కూల్‌లో పదో తరగతి విద్యార్థులకు నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతి

పెద్దాపురం: విద్యార్థి దశలో పదో తరగతి ఉన్నత విద్యకు తొలిమెట్టు. ఈ క్రమంలో టెన్త్ పరీక్షల్లో నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలని అటు ఉపాధ్యాయులు, గ్రేడ్ పాయింట్లు సాధించాలని ఇటు విద్యార్థులు అవిశ్రాంతంగా కృషి చేస్తుంటారు. ఈ ఏడాది పదో తరగతి పరీక్షలు మార్చి 18 నుంచి 30వ తేదీ వరకు జరుగనున్నాయి. గత నెల నుంచే పాఠశాలల్లో విద్యార్థులకు ప్రత్యేక పునశ్చరణ తరగతులు నిర్వహిస్తున్నారు. బృంద చర్చలకు ప్రాధాన్యం ఇస్తూ వారిని పరీక్షలకు సన్నద్ధం చేస్తున్నారు. ఈ నెల 23 నుంచి ఫార్మెటివ్-3 పరీక్షలు జరగనున్నాయి. ఫిబ్రవరి 23 నుంచి ప్రీ ఫైనల్ పరీక్షలు జరుగనున్నాయి. పెద్దాపురం మండలంలో 14 ఉన్నత పాఠశాలల్లో దాదాపు 923 మంది పరీక్షలకు హాజరు కానున్నారు. ఈ క్రమంలో టెన్త్ విద్యార్థులను పరీక్షలకు ఎలా సన్నద్ధం చేస్తున్నదీ వారి మాటల్లోనే..

వారిపై ఒత్తిడి లేకుండా..



డిసెంబర్ ముందు నుంచే పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నాం. ఒత్తిడి లేకుండా పాఠ్యాంశాలపై పట్టు సాధించేలా విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నాం. ఆయా సబ్జెక్టుల పాఠ్యాంశాలను పునరుశ్చరణ చేస్తున్నాం. పరీక్షల సమయంలో అవలంబిస్తున్న విధానంపై అవగాహన కల్పిస్తున్నాం.

–ఎం.వెంకటరమణ, ఉపాధ్యాయుడు, కాండ్రకోట, పెద్దాపురం మండలం

వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ



ఫార్మెటివ్ పరీక్షల్లో వచ్చిన మార్కుల ఆధారంగా పాఠశాలలో ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నాం. ఉదయం, సాయంత్రం సబ్జెక్టుల వారీగా విద్యార్థులతో పునరుశ్చరణ చేస్తున్నాం. చదువులో వెనుకబడిన విద్యార్థులు పురోగతి సాధించేలా మరింత సమయాన్ని కేటాయించి వారి సందేహాలను నివృత్తి చేస్తున్నాం. ప్రధానంగా ఆంగ్లం, గణితం, భౌతిక శాస్త్రాల్లో సులభంగా మార్కులు సాధించే పద్ధతులు, మెళకువలను వివరిస్తున్నాం. ప్రతి విద్యార్థి ఉత్తీర్ణతతో పాటు మంచి మార్కులు సాధించాలనే లక్ష్యంతో పూర్తి స్థాయిలో తరగతులు నిర్వహిస్తున్నాం –శ్రీవల్లి, ఉన్నత పాఠశాల హెచ్‌ఎం, చంద్రమాంపల్లి, పెద్దాపురం మండలం

క్రీడా ప్రతిభను వెలికితీసేందుకే..

- జెడ్పీటీసీ సూరిబాబు
- ముగిసిన ఆడుదాం ఆంధ్రా పోటీలు



నియోజకవర్గ స్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులను అభినందిస్తున్న ప్రజా ప్రతినిధులు

పెద్దాపురం: ప్రతి ఒక్కరిలో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికి తీసేందుకే రాష్ట్ర ప్రభుత్వం ఆడుదాం ఆంధ్రా పోటీలు నిర్వహిస్తోందని జెడ్పీటీసీ గవరసాని సూరిబాబు అన్నారు. మండల స్థాయి ఆడుదాం ఆంధ్రా క్రీడల ముగింపు సభ శనివారం మండలంలోని ఆర్బీ పట్నం హైస్కూల్‌లో ఎంపీడీఓ బి.అశోక్‌కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ సూరిబాబు మాట్లాడుతూ ప్రతి ఒక్కరిలో క్రీడా నైపుణ్యం దాగి ఉంటుందన్నారు. వాటిని వెలికితీసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సచివాలయాల వారీగా, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయి క్రీడలను నిర్వహిస్తున్నట్టు తెలిపారు. పట్టణ, గ్రామీణ యువత క్రీడల్లో పాల్గొని తమ ప్రతిభ కనపర్చి రాష్ట్ర స్థాయిలో నియోజకవర్గానికి గుర్తింపు తీసుకువచ్చేలా సిబ్బంది కృషి చేయాలన్నారు. ఎంపీపీ పెంకే సత్యవతి, వైస్ ఎంపీపీ మిరియాల రాజా, పీఏసీఎస్ అధ్యక్షుడు నల్లల నాగేంద్రబాబు, గోపు మురళి మాట్లాడుతూ గ్రామీణ స్థాయి నుంచి మండల స్థాయి క్రీడలకు ఎంపికైన క్రీడాకారులు నియోజకవర్గ, జిల్లా స్థాయిలోనూ ప్రతిభ కనబరచి ఆయా గ్రామాలకు పేరు తీసుకురావాలన్నారు. ఆయా విభాగాల్లో మండల స్థాయి నుంచి నియోజకవర్గ స్థాయికి ఎంపికైన కొండపల్లి, తాటిపర్తి, దివిలి, తిరుపతి, మర్లావ, కట్టమూరు క్రీడాకారులను జెడ్పీటీసీ, ఎంపీపీ, వైస్ ఎంపీపీ తదితరులు అభినందించారు. కార్యక్రమంలో పరిమి శ్రీను, గోలి రామారావు, ఎంపీటీసీ జి.భద్రరావు, నరాలశెట్టి త్రినాథ్, పెంటా విజయ్‌కుమార్, పెంకే రాంబాబు, పంచాయతీ కార్యదర్శులు, ఆయా గ్రామాల క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.



విజేతకు బహుమతి అందజేసిన ఎంపీపీ సత్తిబాబు

ఉత్కంఠగా క్రికెట్ మ్యాచ్

సామర్లకోట: గ్రామీణ స్థాయిలో క్రీడాకారులలో ఉన్న క్రీడా స్ఫూర్తిని వెలికి తీయడానికి ఆడుదాం–ఆంధ్ర క్రీడలు దోహదపడతాయని ఎంపీపీ బొబ్బరాడ సత్తిబాబు అన్నారు. క్రికెట్ పోటీల ముగింపు సందర్భంగా శనివారం ఆయన విజేతలకు బహుమతులు అందజేశారు. శనివారం పనసపాడు–మాధవపట్నం జట్ల మధ్య జరిగిన క్రికెట్ మ్యాచ్ ఉత్కంఠగా సాగింది. మండల స్థాయి ఆటల పోటీలను గొంచాల – అచ్చంపేట కూడలి వద్ద నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా ఫైనల్ మ్యాచ్ హోరా హోరీగా సాగింది. చివరికి పనసపాడు జట్టు మాధవపట్నం జట్టును ఒక పరుగు తేడాతో ఓడించి నియోజకవర్గస్థాయి పోటీలకు ఎంపికైంది. విజేతకు ఎంపీపీ బొబ్బరాడ సత్తిబాబు బహుమతులు అందజేశారు. ఎంపీడీఓ డి.శ్రీలలిత, వైస్ ఎంపీపీ ములసా శ్రీను, సొసైటీ అధ్యక్షుడు వీరంరెడ్డి నాని, అచ్చంపేట పంచాయతీ కార్యదర్శి తోట సత్యనారాయణ, ఈఓ పీఆర్డీ కర్రి హరికృష్ణ సత్యారెడ్డి, హుస్సేన్‌పురం ఉప సర్పంచ్ యవర్న చంద్రశేఖర్, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

హోంగార్డులకు న్యాయం చేయాలని వినతి



హోంగార్డుల సమస్యలపై మిథున్‌రెడ్డికి వినతిపత్రం సమర్పిస్తున్న రిపబ్లికన్ పార్టీ నేతలు

జగ్గంపేట: రాష్ట్రంలో సుమారు 15 వేల మంది హోంగార్డులు పోలీసులతో సమానంగా విధులు నిర్వహిస్తున్నారని, వారి సమస్యలను ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించాలని రిపబ్లికన్ పార్టీ నేతలు కోరారు. ఈ మేరకు విజయవాడలో శుక్రవారం వైఎస్సార్ సీపీ ఉభయగోదావరి జిల్లాల రీజినల్ కో ఆర్డినేటర్ పి.మిథున్‌రెడ్డికి వినతిపత్రం సమర్పించినట్టు తెలిపారు. రిపబ్లికన్ పార్టీ సౌత్ ఇండియా ఆర్గనైజింగ్ సెక్రటరీ పులి ప్రసాద్, జిల్లా అధ్యక్షుడు జుత్తుగ నాగేశ్వరరావు శనివారం జగ్గంపేటలో విలేకర్లతో మాట్లాడారు. విజయవాడలో అంబేడ్కర్ విగ్రహావిష్కరణకు వెళ్లిన సందర్భంగా రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ జాన్ వెస్లీ ఆధ్వర్యంలో మిధున్‌రెడ్డిని కలిసినట్లు తెలిపారు. రాష్ట్రంలో చాలీచాలని జీతాలతో హోంగార్డులు విధులు నిర్వహిస్తున్నారని, వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించాలని కోరారు. దీనిపై మిధున్‌రెడ్డి సానుకూలంగా స్పందించారని తెలిపారు. కార్యక్రమంలో దళిత నేతలు వల్లూరి సత్యానందం తదితరులు పాల్గొన్నారు.

మత సామరస్యానికి ప్రతీక ఉరుస్

మున్సిపల్ వైస్ చైర్మన్ సాయి ప్రసాద్



దర్గా వద్దకు గంధాన్ని తీసుకువస్తున్న ముస్లిం సోదరులు

పెద్దాపురం: మత సామరస్యానికి ప్రతీకగా స్థానిక తొమ్మిది మూరల సాయిబు ఉరుస్ ఉత్సవం దోహదపడతుందని మున్సిపల్ చైర్‌పర్సన్ బొడ్డు తులసీ మంగ తాయారు, వైస్ చైర్మన్ నెక్కంటి సాయి ప్రసాద్, కనకాల మహాలక్ష్మి, అగ్రో డైరెక్టర్ సయ్యద్ జానీ, స్థానిక ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప అన్నారు. స్థానిక షేక్ హజరత్ పాచ్చా ఔలియా (తొమ్మిది మూరల సాయిబు) సమాధి వద్ద శనివారం రాత్రి నిర్వహించిన ఉరుస్ వారు ప్రారంభించారు. ముస్లిం పెద్దలు అబ్దుల్ గఫర్‌ఖాన్, ఎండి లాయక్ అలీ, ఎంఎల్ అలీ నిర్వహించిన ముస్లిం ప్రార్థనల్లో వారు భాగస్వాములై మసీద్‌లోని సాయిబు సమాధి వద్ద నివాళులర్పించారు. వైస్ చైర్మన్ సాయి ప్రసాద్ మాట్లాడుతూ హిందూ ముస్లిం, క్రైస్తవులు ఐక్యంగా ఏటా ఉరుస్ జరుపడం అభినందనీయమన్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ముస్లింలకు అధిక ప్రాధాన్యతమిచ్చి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఇమామ్‌లకు జీతాలతో పాటు అన్ని విధాల ఆదుకుంటున్నారన్నారు. ఎమ్మెల్యే రాజప్ప మాట్లాడుతూ పెద్దాపురం రాజా వారి వద్ద సైనికుడిగా పని చేసిన తొమ్మిది మూరల హజరత్ షా రహమ్‌తుల్లా అల్లా ద్వారా మహిమను పొందిన వ్యక్తిగా ప్రజల పూజలు అందుకుంటున్నారన్నారు. ఈ సందర్భంగా స్థానిక ఎండీ సతార్ ఇంటి వద్ద నుంచి గుర్రపు గంధాన్ని ఊరేగింపుగా సమాధి వద్దకు తీసుకు రాగా సాయిబు సమాధిపై గంధాన్ని పూసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం మిమిక్రీ, మ్యూజికల్ నైట్, పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు నిర్వహించిన ఆత్మీయ విందును సాయి ప్రసాద్ ప్రారంభించారు. మున్సిపల్ కో–ఆప్షన్ సభ్యులు షేక్ రఫీ, కౌన్సిలర్ విడదాసరి రాజా, టీడీపీ నాయకులు తూతిక రాజు, రాజా సూరిబాబు రాజు, అబ్దుల్ రజాక్, పలువురు ముస్లింలు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

ఫ్యామిలీ డాక్టర్‌తో ప్రజల వద్దకే వైద్యం



ధార మల్లాపురంలో రోగులకు పరీక్షలు చేస్తున్న వైద్యాధికారి సౌమ్యశ్రీ

శంఖవరం: ఫ్యామిలీ డాక్టర్ విధానంతో ప్రజలకు ప్రభుత్వ వైద్యం మరింత చేరువైందని పి.మల్లాపురం పీహెచ్‌సీ వైద్యాధికారి సౌమ్యశ్రీ అన్నారు. మండలంలోని ధారామల్లాపురం గ్రామంలో శనివారం ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం నిర్వహించారు. డాక్టర్ సౌమ్యశ్రీ రోగులకు పరీక్షలు చేసి మందులు అందజేశారు. మంచానికే పరిమితమైన రోగుల ఇళ్లకు వెళ్లి వైద్య సేవలు అందించారు. కౌమార దశలో ఉన్న యువతుల్లో రక్తహీనత ఉంటే ఫోలిక్ యాసిడ్ మాత్రలు పంపిణీ చేశారు. వ్యక్తిగత శుభ్రతపై అవగాహన కల్పించారు. అంగన్‌వాడీ కేంద్రం, పాఠశాలలకు వెళ్లి చిన్నారులకు పరీక్షలు చేశారు. 50 మంది సాధారణ రోగులు, 15 మంది గర్భిణులు, ఇద్దరు బాలింతలు, 20 మంది మధుమేహ బాధితులు, 25 మంది రక్తపోటుతో బాధపడుతున్న వారికి సేవలు అందిచామని వైద్యాధికారి సౌమ్యశ్రీ తెలిపారు.

మృతుడి కుటుంబానికి బీమా అందజేత

గండేపల్లి: మండలంలోని నీలాద్రిరావుపేటకు చెందిన వెంపల సత్తిబాబు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన కుటుంబానికి వైఎస్సార్ జీవిత బీమా మంజూరైంది. తక్షణ సహాయం కింద శనివారం రూ.10 వేలను పంచాయతీ కార్యదర్శి తరంగిణి, సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ ప్రసాద్, వైఎస్సార్ సీపీ గ్రామ అధ్యక్షుడు కాకి శ్రీను తదితరులు మృతుడి కుటుంబానికి అందజేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ శివ గోవిందు, నక్కా అబ్బు తదితరులు పాల్గొన్నారు.

పశువుల పాక దగ్ధం

- మూడు దూడలు సజీవ దహనం
- రెండు గేదెలకు తీవ్ర గాయాలు



మంటల్లో కాలి బూడిదయిన మూగజీవాలు



మంటల్లో తీవ్ర గాయాలైన గేదె

పిఠాపురం: పిఠాపురం మండలం వెల్దుర్తిలో గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు అటించడంతో పశువుల పాక దగ్ధమైంది. ఈ ప్రమాదంలో మూడు దూడలు సజీవ దహనం కాగా రెండు గేదెలకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానిక పోలీసుల కథనం ప్రకారం... వెల్దుర్తిలో పాలపర్తి దొరబాబుకు చెందిన పశువుల పాకకు శుక్రవారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు నిప్పంటించారు. అప్పటివరకు పొలంలో ఉన్న దొరబాబు ఇంటికి భోజనానికి వెళ్లాడు. భోజనం చేసి మళ్లీ పొలంలోకి వెళదామనుకున్నాడు. కొంచెం పని ఉండడంతో ఇంటి దగ్గరే ఉండిపోయాడు. ఇంతలో తన పశువుల పాకలో అగ్నిప్రమాదం సంభవించినట్లు స్థానికులు చెప్పడంతో పరుగున పొలంలోకి వెళ్లగా అప్పటికే పాక పూర్తిగా దగ్ధమైంది. పాకలోని కట్టేసి ఉన్న మూడు దూడలు సజీవ దహనమయ్యాయి. రెండు గేదెలకు తీవ్ర గాయాలయ్యాయి. పశువులు కట్టేసి ఉండడంతో తప్పించుకునే వీలు లేక అగ్నికి ఆహుతయ్యాయి. ప్రమాద విషయం తెలుసుకున్న పిఠాపురం అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. కాగా అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోయింది. పిఠాపురం రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ప్రతిరోజూ పొలంలో నిద్రించే తనను పాత కక్షలతో చంపాలని పథకం ప్రకారమే పాకకు నిప్పు అంటించారని బాధితుడు దొరబాబు ఆరోపించారు. పోలీసులు ఆకోణంలో కేసు దర్యాప్తు చేస్తున్నారు. ఘటనపై సమగ్ర విచారణ జరిపించి, దోషులను కఠినంగా శిక్షించాలని బీజేపీ సమన్వయకర్త బీవీకే రాజు డిమాండ్ చేశారు. బీజేపీ నాయకులతో కలిసి శనివారం ఆయన ప్రమాద స్థలాన్ని పరిశీలించారు.

హరిదాసుకు సత్కారం



జె.కొత్తూరులో హరిదాసు కృష్ణను సత్కరిస్తున్న గ్రామ పెద్దలు

జగ్గంపేట: మండలంలోని జె.కొత్తూరులో శనివారం హరిదాసును ఘనంగా సన్మానించారు. సంక్రాంతి సందర్భంగా భద్రాచలం వద్ద కూనవరం నుంచి వచ్చి నెల రోజుల పాటు జె.కొత్తూరులో నగర సంకీర్తన నిర్వహించిన హరిదాసు కృష్ణను గ్రామ పెద్దలు, చిన్నయ్యపేట యూత్ సభ్యుల ఆధ్వర్యంలో శాలువా, పూలమాలతో సత్కరించి రూ.20 వేలు, కొత్త దుస్తులు అందజేశారు. మన సంస్కృతి, సంప్రదాయాలపై ప్రజలకు మరింత అవగాహన కల్పించాలని కోరారు. కార్యక్రమంలో పలువురు గ్రామ పెద్దలు, చిన్నయ్యపేట యూత్ సభ్యులు పాల్గొన్నారు.

ఇంటింటికీ అయోధ్యరాముని అక్షతల పంపిణీ



అమినాబాద్‌లో అయోధ్యరాముని అక్షింతలను పంపిణీ చేస్తున్న దృశ్యం

కొత్తపల్లి: మండలంలోని ఉప్పాడ, అమినాబాద్ గ్రామాల్లో శనివారం ఇంటింటికీ అయోధ్యరాముని అక్షతలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. విశ్వ హిందూపరిషత్ సభ్యులు, రామభక్తులు అయోధ్య నుంచి వచ్చిన శ్రీరాముని అక్షతలతో గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు. రామాలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గ్రామంలో ఇంటింటికీ వెళ్లి ప్రజలకు అక్షతలు పంపిణీ చేశారు. శ్రీరాముని విగ్రహ ప్రతిష్ఠ రోజున అక్షతలను శిరస్సుపై వేసుకోవాలని సూచించారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా | స్ట్రెస్డ్ అసెట్స్ మేనేజ్‌మెంట్ బ్రాంచ్, సికింద్రాబాద్

డి.నెం. 5-9-76,2వ మరియు 3వ అంతస్తులు, ప్రభాత్ టవర్స్, SBI అమరావతి, LHO ఎదురుగా, చాపెల్ రోడ్డు, గన్ ఫౌండ్రీ, హైదరాబాద్ - 500001. ఇ-మెయిల్ ఐడి : team 3samb.sec@sbi.co.in, టెలిఫోన్ : 040-23221850

అధీకృత అధికారి వివరాలు: పేరు : శ్రీ యస్.సాయిబాబా
ఇ-మెయిల్ ఐడి : team3samb.sec@sbi.co.in, మొబైల్ నం. 94087 09424

వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 8(6) కు నిబంధనలతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకు కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన

[illegible] తేది.06.02.2024 [illegible]

1) [illegible]

బకాయి మొత్తం : తేది.31-12-2023 నాటికి రూ.29,39,02,086.43 పై. [illegible] + తేది.01-01-2024 నుండి వడ్డీ + ఖర్చులు

స్థిరాస్తుల వివరణ, రిజర్వు ధర, డిపాజిట్ చేయవలసిన బయానా మరియు బిడ్ ఇంక్రిమెంట్ మొత్తాలు వేలం తేది మరియు సమయాలు దిగువ తెలియజేయబడినవి :

లాట్ -1 : [illegible] SRO సామర్లకోట వద్ద నమోదైన సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.7079/2014, తేది.04.12.2014 ద్వారా కవరు చేయబడిన ఆస్తి, [illegible] ఎకరా.0.90 సెంట్లు. [illegible]
రిజర్వు ధర : రూ.1,00,00,000/- ధరావత్తు : రూ.10,00,000/- బిడ్ ఇంక్రిమెంట్ రూ.50,000/-
వేలం తేది : 06.02.2024, వేలం సమయం : ఉ.11.00 గం. నుండి మ. 01.00 గం. వరకు

లాట్ -2 : [illegible] SRO సామర్లకోట వద్ద నమోదైన సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.8978/2014, తేది.04.12.2014 ద్వారా కవరు చేయబడిన ఆస్తి, [illegible] ఎకరా.0.95 సెంట్లు. [illegible]
రిజర్వు ధర : రూ.76,00,000/- ధరావత్తు : రూ.7,60,000/- బిడ్ ఇంక్రిమెంట్ రూ.50,000/-
వేలం తేది : 06.02.2024, వేలం సమయం : ఉ.11.00 గం. నుండి మ. 01.00 గం. వరకు

లాట్ -3 : [illegible] SRO [illegible] వద్ద నమోదైన సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.531/2015, తేది.10.02.2015 ద్వారా కవరు చేయబడిన ఆస్తి, [illegible] ఎకరా.0.95 సెంట్లు. [illegible]
రిజర్వు ధర : రూ.76,00,000/- ధరావత్తు : రూ.7,60,000/- బిడ్ ఇంక్రిమెంట్ రూ.50,000/-
వేలం తేది : 06.02.2024, వేలం సమయం : ఉ.11.00 గం. నుండి మ. 01.00 గం. వరకు

లాట్ -4 : [illegible] SRO [illegible] వద్ద నమోదైన సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.572/2015, తేది.27.07.2015 ద్వారా కవరు చేయబడిన ఆస్తి, [illegible] ఎకరా.0.90 సెంట్లు. [illegible]
రిజర్వు ధర : రూ.1,00,00,000/- ధరావత్తు : రూ.10,00,000/- బిడ్ ఇంక్రిమెంట్ రూ.50,000/-
వేలం తేది : 06.02.2024, వేలం సమయం : ఉ.11.00 గం. నుండి మ. 01.00 గం. వరకు

లాట్ -5 : [illegible]
రిజర్వు ధర : రూ.1,71,00,000/- ధరావత్తు : రూ.17,10,000/- బిడ్ ఇంక్రిమెంట్ రూ.1,00,000/-
వేలం తేది : 06.02.2024, వేలం సమయం : ఉ.11.00 గం. నుండి మ. 01.00 గం. వరకు

లాట్ -6 : [illegible] SRO [illegible] వద్ద నమోదైన సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.1043/2013, తేది: 27.07.2013 [illegible] ద్వారా కవరు చేయబడిన ఆస్తి: [illegible]
రిజర్వు ధర : రూ.1,29,50,000/- ధరావత్తు : రూ.12,95,000/- బిడ్ ఇంక్రిమెంట్ రూ.1,00,000/-
వేలం తేది : 06.02.2024, వేలం సమయం : ఉ.11.00 గం. నుండి మ. 01.00 గం. వరకు

బయానా చెల్లింపు : [illegible] (BAPI) పోర్టల్ (https://www.mstcecommerce.com/auctionhome/ibapi/index.jsp) [illegible] IBAPI పోర్టల్ IBAPI వ్యాలెట్‌కి బయానా డిపాజిట్ [illegible] 9408709424 [illegible]
గమనిక : [illegible] www.sbi.co.in, https://ibapi.in [illegible]

తేది. : 12-01-2024, ప్రదేశం : హైదరాబాద్ సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా